
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 240 | శుక్రవారం 20 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## 'యోగా'.. విశాఖ వేదికగా

# మెగా ఏర్పాట్లు

**రేపు రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ**

**ఏకకాలంలో దాదాపు 5 లక్షల మంది యోగా చేసేందుకు సిద్ధం**

**విశాఖకు చేరుకున్న ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**









**(అంకుశం, విశాఖపట్నం, జూన్ 20):**

విశాఖపట్నంలో శనివారం నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మో దీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. విశాఖలోని ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు 26 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ కార్యక్రమం జరగనుంది, దీనిలో దాదాపు 5 లక్షల మంది ఏకకాలంలో యోగా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ ఈవెంట్‌తో రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సృష్టించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది, వీటిలో 25,000 మంది గిరిజన విద్యార్థులు 108 సూర్య నమస్కారాలు చేయడం ఒకటి. ఈవెం ట్‌ను 'యోగాంధ్ర 2025'గా పిలుస్తున్నారు, దీని థీమ్ 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్'. శుక్రవారం సాయంత్రం ప్రధాని మోదీ విశాఖకు - మిగతా2లో

## వారిని ఓ కంట


# కనిపెట్టండి

- డిప్యూటీ సీఎం పవన్ ఆదేశం..
- అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని
- సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి
- వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోం
- ఇది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి**

వైఎస్ జగన్ పల్నాడు జిల్లా, సత్తెనపల్లి పర్యటనలో వైసీపీ పార్టీ నేతలు చంపేస్తాం, నరికేస్తాం అంటూ బహిరంగంగానే విధ్వంసం సృష్టించడంపై.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. అనుమతులు లేకుండా డీజేలు, ర్యాలీలు నిర్వహించడంతో పాటు నిబంధనలు తుంగలో తొక్కి ఇరువురు వ్యక్తుల మరణానికి కారణమైనందుకు ఇప్పటికే పోలీసులు చర్యలకు దిగారు. అల్లర్లకు కారణమైన వారిపై వరసగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అసాంఘిక శక్తులపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని - మిగతా3లో



## ఆంగ్లం సిగ్గుచేటు కాదు..

# విద్యార్థుల అభివృద్ధికి ఊతం

- ప్రపంచంతో పోటీ పడే ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష నేర్చుకోవాలి
- భాజపా, ఆర్ఎస్ఎస్‌లకు పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని.. సమానత్వాన్ని సాధించడం ఇష్టం లేదు
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

## యోగా డే కార్యక్రమాన్ని

# గ్రాండ్ సక్సెస్ చేద్దాం



- యోగా మన సంస్కృతి, మన సంపద
- శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దాం
- విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే నుంచి దీనికి నాంది పలుకుదాం
- ప్రధాని మోదీ సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్‌లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం:**

యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చం ద్రబాబు విశాఖపట్నం చేరుకున్నారు. జిల్లా నాయకులు సీఎంకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడారు. "యోగా మన సంస్కృతి, మన సంపద. శారీరక, మానసిక ఒత్తిడిని తగ్గించే యోగాను నిత్యం ఆచరిద్దాం. విశాఖ వేదికగా జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే నుంచి దీనికి నాం ది పలుకుదాం. ప్రధాని మోదీ సమక్షంలో విశాఖ ఆర్కే బీచ్‌లో జరుగనున్న యోగా డే కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేద్దాం. రాష్ట్రంలో వాడవాడలా యోగా సాధనతో సరికొత్త రికార్డు సృష్టి ద్దాం. వారసత్వంగా వచ్చిన యోగాను మనమంతా ఆచరించటం తో పాటు భవిష్యత్ తరాలకూ అందిద్దాం" అని పిలుపునిచ్చారు.

## 'బుచ్చయ్య.. వయసుకు తగ్గ

# మాటలు మాట్లాడయ్యా'



- బుచ్చయ్య చౌదరి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు
- జగన్ తల నరికితే తప్పేంటి అంటారా..?
- బుచ్చయ్య చౌదరి వయస్సు తగ్గట్లుగా నడుచుకోవాలి
- 77 ఏళ్లు వచ్చినా ఇంకా ఏదో ఆశించి మాట్లాడుతున్నారు.
- మాజీ మంత్రి సాకే శైలజానాథ్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరికి మాజీ మంత్రి సాకే శైలజానాథ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వయసుకు తగ్గట్లు మాట్లాడాలని హితవు పలికారు. వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందించారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. బుచ్చయ్య చౌదరి ఇష్టానుసారం మాట్లాడుతు న్నారు. జగన్ తల నరికితే తప్పేంటి అంటారా..?. బుచ్చయ్య చౌదరి వయస్సు తగ్గట్లుగా నడుచుకోవాలి. 77 ఏళ్లు వచ్చినా ఇంకా ఏదో ఆశించి మాట్లాడుతున్నారు. చంద్రబాబు మెప్పు కోసం - మిగతా3లో

## ప్రజలకు.. 'వైఎస్ జగన్ అంటే నమ్మకం..

# చంద్రబాబు అంటే మోసం'

**గుంటూరు:** వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడు జిల్లా,సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల పర్యటనను అడ్డుకునేందుకు ప్రయత్నించి కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. వైఎస్ జగన్ రెంట పాళ్ల పర్యటనపై విడుదల రజిని శుక్రవారం మీడియా మాట్లాడారు. పల్నాడుజిల్లా చిలకలూరిపేట క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకూ వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పెరుగుతున్న ఆదరణ, కూటమి పాలనపై ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆగ్రహంను చూసి భయంతో రాజకీయంగా ఆయన ఉనికినే లేకుండా చేయాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే టీడీపీ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి ఎటువంటి దారుణమైన వ్యాఖ్యలు చేశాడో మొత్తం రాష్ట్ర ప్రజలంతా చూశారని అన్నారు. ఈ వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఇంకా ఆమె ఎమన్నారంటే.. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు ఏకంగా మాజీ సీఎం ఎస్ జగన్‌ను భూస్థాపితం చేస్తానంటూ మాట్లాడారు. ఆయన పార్టీలోని మరో నేత బుచ్చయ్యచౌదరి విచక్షణ మరిచి వైఎస్ జగన్‌కు హాని కలిగిస్తామనే రీతిలో దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఇవ్వన్నీ చూస్తుంటే టీడీపీ తెర వెనుక ఏదో కుట్ర చేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయి.




**ప్రజాధరణకు పల్నాడు పర్యటనే సాక్ష్యం**

పల్నాడు జిల్లాలో వైఎస్ జగన్ పర్యటనను కూటమి ప్రభుత్వం అడ్డుకునేందుకు ఎంత ప్రయత్నించినా ప్రజలు మాత్రం ఆయనను అక్కున చేర్చుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కూటమి ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ చెందిన నాయకుడు నాగమల్లేశ్వరరావును పోలీసుల ద్వారా తీవ్రంగా వేధించడంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వైఎస్ జగన్ వస్తున్న నేపథ్యంలో మొత్తం పోలీస్ యంత్రాంగాన్ని మోహరించి, ఆయన పర్యాటనను విఫలం చేయాలనే కుట్రతో కూటమి ప్రభుత్వం వ్యవహరించింది. ఈ పర్యటనకు వాహనాలను అందించకూడదని ట్రావెల్ ఏజెన్సీలను బెదిరించారు, పెట్రోల్ బంక్‌లు, హొటళ్ళను బలవంతంగా మూసివేయించారు. అయినా కూడా ప్రజలు పెద్ద ఎత్తున వైఎస్ జగన్‌ను చూసేందుకు తరలివచ్చారు. వైఎస్ జగన్‌కు అడుగుడుగునా స్వాగతం పలుకుతూ రోడ్లపై పోటెత్తారు. వైఎస్ జగన్ అంటేనే దేశంలోనే అత్యంత ప్రజాధరణ పొందిన నాయకుడు. ఈ కూటమి ప్రభుత్వ మోసాన్ని గుర్తించామంటూ వైఎస్ జగన్‌కు ప్రజలు తమ మద్దతును ప్రకటించారు.

**చనిపోయిన వారిపైనా రాజకీయమా?**


వైఎస్ జగన్ పర్యటనలో దురదృష్టవశాత్తు ఇరువురు చనిపోతే, దానిని కూడా వివాదంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం శతవిధాలుగా ప్రయత్నించింది. వైఎస్ జగన్ కాన్వాయి వాహనం తగిలి సింగయ్య అనే వ్యక్తి చనిపోయారంటూ ఒక తప్పుడు ప్రచారం చేశారు. అలాగే సత్తెనపల్లిలో ఒక యువకుడు సొమ్మసిల్లి పడిపోయాడు, అతడిని ఆసుపత్రికి తరలించే సరికే అతడు చనిపోయాడు. ఈ ఘటనలు గురించి తెలియగానే వైఎస్ఆర్‌సీపీ నేతలు వారి కుటుంబసభ్యులను పరామర్శించడం, ఆ కుటుంబాలకు ఆర్థిక సాయంను అందచేయడం కూడా జరిగింది. ఆ కుటుంబాల పట్ల మా బాధ్యతను ఎక్కడా మరిచిపోలేదు. చివరికి వారి అంత్యక్రియల్లో కూడా పార్టీ నేతలు ఎంతో బాధతో పాల్గొని, ఆ కుటుంబాలను ఓదార్చడం జరిగింది.

**అమాయకుల ప్రాణాలను బలికొన్నది చంద్రబాబు కాదా?**

చంద్రబాబు గతంలో సీఎంగా ఉండి, గోదావరి పుష్కరాల సందర్భంగా తన ప్రచారయావతో 29 మందిని బలితీసుకున్నారు. ఇరుకుసందుల్లో సభలను పెట్టి, జనాలను ఎక్కువగా చూపాలనే ప్రయత్నంలో భాగంగా కందుకూరిలో ఎనిమిది మందిని పొట్టనపెట్టుకున్నారు. అలాగే గుంటూరులో టీడీపీ తరుపున చీరెల పంపిణీ పేరుతో మహిళలకు ఆశచూపి, తొక్కిసలాటకు దారితీసిన పరిస్థితిలో ముగ్గురు చనిపోయారు. చంద్రబాబు అసమర్థ పాలనలో తిరుపతి క్యూలైన్లలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వీరి కుటుంబాలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఈ మరణాలు చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్యలు కావా? తన వల్ల జరిగిన దారుణాలను చంద్రబాబు మరిచిపోయారా?' అని ప్రశ్నించారు.

# ఏపీలో మావోల కదలికలు

**విశాఖపట్టణం :** ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల అంతమే లక్ష్యంగా చేపట్టిన ఆపనేషన్లలో మావోయిస్తులకు ద్బెమిద దెబ్బతగులుతూనే ఉంది. వరుస ఆపరేషన్లలో మావోయిస్టు పార్టీ కీలక సెంట్రల్ నేతలు ఒక్కొరు హతమవుతున్నారు. ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతం నుంచి రంపచోడవరం డివిజన్‌వైపు మావోనేతలు ఇటువైపుగా వరుస కట్టడం వారి ఉనికికే ప్రమాదాన్ని తీసుకొస్తుందా అంటే అవుననే అంటున్నారు. పోలీసులు చేపడుతున్న కూంబింగ్‌లో వరుసగా మావోల కీలక నేతలు హతమవుతున్న నేపథ్యంలో జూన్ 18 మావోలకు మరింత పెద్దదెబ్బ తగిలినట్లయ్యింది.. రంపచోడవరానికి 26 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవిపట్నం మండలం కించకూరు కాకవాడ గండి దట్టమైన అటవీప్రాంతంతంలో పోలీసులకు, మావోలకు జరిగిన ఎదురుకాల్పుల్లో కీలక నేతలు మృత్యువాత పడడం సంచలనంగా మారింది.చాలా రోజులుగా రంపచోడవరం పరిసర ప్రాంతాల్లో మావోల కదలిక కూడా అంతంత మాత్రంగా మారిందని అయితే తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ప్రాంతంలో మావోయిస్టులు కదలికలు ఉన్నాయనే తెలుస్తోంది. పోలీసులు, మావోల మధ్య జరిగి ఎదురు కాల్పల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రావి వెంకట హరిచైతన్య అలియాస్ అరుణ(మావోయిస్టు నేత చలపతి సతీమణి), ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అంజు మృతి చెందారు. దీంతో రంపచోడవరంలో మావో కదలికలున్నాయన్న విషయం బాహ్య ప్రపంచానికి తెలిసింది.. ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులను నిర్మూలించే లక్ష్యంతో పోలీసులు పనిచేస్తుండగా వరుస సంఘటనలతో కీలక సెంట్రల్‌కమిటీ నేతలు దుర్మరణం చెంది పార్టీ కోలుకోలేని స్థితిలోకి వెళ్లింది.. ఈక్రమంలోనే ఏవీబీ నుంచి ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతం మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోకి వచ్చే రంపచోడవరం డివిజన్‌లోకి మావోయిస్తు పార్టీ కీలక నేతలు వరుస కడుతున్నారని పోలీసలు గుర్తించారు. ఈక్రమంలోనే ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు కీలక నాయకుడిగా ఉన్న



చలపతిరావు అలియాస్ చలపతి కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం డివిజన్ చింతూరు ఏజెన్సీ ప్రాంతం ముక్కాళి అటవీప్రాంతంలో జరిగింది. ఆ తరువాత ఇదే జిల్లాలోని వై.రామవరం ఏజెన్సీ ప్రాంతంలోని యార్లగడ్డ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఈప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తోంది.. కగార్ ఆపరేషన్‌లో భాగంగా గ్రేహౌండ్స్ బలగాలు రంపచోడవరం డివిజన్ పరిధిలో ఇటీవల కాలంలో విస్తృతంగా కూంబింగ్ నిర్వహిస్తుండడానికి కారణం ప్రధానంగా ఈ ప్రాంతంలోకి గత కొంతకాలంగా మావోయిస్తులు వస్తుండడం కారణంగా నిలుస్తోందంటున్నారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతి పరిజ్ఞానంతో మావోయిస్టుల కదలికలపై నిరంతర నిఘా పెట్టిన పోలీసులు దట్టమైన అడవుల్లో మావోల ప్రతీ కదలికను ఇట్టే పసిగడుతున్నట్లు తెలుస్తోంది. దట్టమైన అడవుల్లో సైతం థర్మల్ డ్రోన్ల సాయంతో మావోల కదలికలను పసిగట్టగలుగుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతం నుంచి అల్లూరి జిల్లాలోని రంపచోడవరం డివిజన్‌లోకి అటవీమార్గం ద్వారా ఇటీవల కాలంలో వచ్చిన పలువురు మావోయిస్టు పార్టీ కీలకనేతలు ఎదురు కాల్పుల్లో మృతిచెందారు. రంపచోడవరం సమీపంలోని మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు ఇద్దరు మృతి చెందడం కూడా మావోలు మరో మార్గంలేని స్థితిలోనే రంపచోడవరం డివిజన్‌లో తలదాచుకుని మృత్యువాతపడ్డారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# అమాత్య...కోసం మారారా

**ఏలూరు :** దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చాపకింద నీరులా పనిచేసుకుపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ఆయన తన నాయకత్వాన్ని మరింతత పటిష్టం చేసుకునే దిశగా అడుగులువేస్తున్నట్లు కనపడుతుంది. వివాదాలకూ దూరంగా ఉంటున్నారంటే చింతమనేనిప్రభాకర్ కు పార్టీ పెద్దల నుంచి ఏదో సూన లాంటిది వచ్చినట్లే కనపడుతుంది. అందుకే చింతమనేని ప్రభాకర్ గత ఏడాది కాలంగా కాంట్రవర్సీ జోలికి వెళ్లకుండా తన పనులను మాత్రం నెరవేర్చుకుంటున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. చింతమనేని ప్రభాకర్ తెలుగుదేశంపార్టీలో ఫైర్ బ్రాండ్ లీడర్. గతంలో ఎప్పుడూ ఏదో ఒక వివాదంలో ఇరుక్కునే వారు. ఆయన వివాదంలో లేకపోతేనే నాడు వార్త అయ్యేది. కానీ నేడు ఏడాది నుంచి తన పనేదో తానుచేసుకుపోతున్నారంటే ఏదో ఉందన్నది పార్టీలోనూ, దెందులూరు నియోజవర్గం టీడీపీ క్యాడర్ లో జరుగుతున్న చర్చ. తెలుగదేశంపార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా చింతమనేని ప్రభాకర్ స్టయిల్ వేరుగా ఉంటుంది. వివాదాలే రాజకీయంగా ఆయన ఎదుగుదలకు అడ్డంకిగా మారాయన్నది వాస్తవం. పార్టీ అంటే పడిచచ్చిపోయే నేత కావడంతో చింతమనేని ప్రభాకర్ ను టీడీపీ నాయకత్వం దూరం పెట్టదు.చింతమనేని ప్రభాకర్ సీనియర్ రాజకీయ నాయకుడు. 2019 ఎన్నికల్లో చింతమనే ప్రభాకర్ దెందులూరు నుంచి ఓటమి పాలయ్యారు. ఆయనపై వైసీపీ ప్రభుత్వం అనేక కేసులు నమోదు చేసింది. జైలుకు కూడా వెళ్లి వచ్చారు. ఆ సానుభూతితో పాటు కూటమి హవా కూడా తోడవ్వడంతో 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి అబ్బయ్యచౌదరిపై విజయం సాధించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చింతమనేని ప్రభాకర్ పూర్తిగా సాధుజీవిగా మారారు. గతంలో అధికరారంలో ఉన్నప్పుడు, లేనప్పుడు చింతమనేనిని ఇలా చూడలేదన్నది పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తున్న మాట. సన్నిహితుల సూచనలతో... 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అప్పటి ఎమ్మార్వో వనజాక్షిని బెదిరించిన వైనం చింతమనేని ప్రభాకర్ ను రాజకీయంగా ఇబ్బందులపాలు చేసింది. అంతేకాదు పార్టీ ప్రతిష్టను కూడా దిగజార్చింది. తర్వాత కూడా ఆయన తగ్గలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయనలో మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. తాను నిత్యం నిత్యం ప్రజల్లో ఉంటూ, సమస్యలను పరిష్కరిస్తున్నా ఎందుకు ఓటమి చెందానన్నది తనకే అర్ధంకావడం లేదన్నది చింతమనేని ప్రభాకర్ సన్నిహితులవద్ద వ్యాఖ్యానిస్తుంటారట. అయితే వివాదాల వల్లనే ఆయనను జనం 2019 ఎన్నికల్లో దూరం పెట్టారని సన్నిహితులు చెప్పడంతో ఇప్పుడు ఆయన పెద్దగా కనిపించడం లేదు. అలాగనిపార్టీలోనూ, నియోజకవర్గంలో నూయాక్టివ్ గా లేదని కాదు. నిత్యం



ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ మంచిపేరు తెచ్చుకునే ప్రయత్నం నిరంతరం చేస్తున్నారు. ఒశ్రీబనీ .. 2014 లో పార్టీ గెలిచినప్పుడు చింతమనేని ప్రభాకర్ కు మంత్రి పదవి దక్కకపోవడానికి వివాదాలే కారణమని అంటున్నారురు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సీనియర్ నేతగా ఉన్న పుటికీ ఆయనకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా పెద్దగా పదవులు దక్కలేదు. 2009, 2014లో వరసగా దెందులూరు నియోజకవర్గం నుంచి గెలిచిన చింతమనేని ప్రభాకర్ 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అయినా పార్టీ కోసం జెండా వదలలేదు. కార్యకర్తలకు అండగా నిలబడటంలో ముందున్నారు. అనేక కేసులు తనపై నమోదవుతున్నా చింతమనేని ప్రభాకర్ బెదరలేదు. భయపడలేదు. పదవి రావాలంటే కొన్నాళ్ల పాటు కాంట్రవర్సీకి దూరంగా ఉండాలని అధినాయకత్వం చెప్పిన మాటలను ఆయన పాటిస్తున్నారట. తన ప్రత్యర్థి అబ్బయ్య చౌదరిపై కేసులు బనాయించి విదేశాలకు వెళ్లేలా చేసి నియోజకవర్గంపై తన పట్టును మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు.

## 'యోగా'.. విశాఖ వేదికగా మెగా ఏర్పాట్లు



-**మొదటిపేజీ తరువాయి**

చేరుకున్నారు. శనివారం ఉదయం 6:30 గంటలకు బీచ్‌లో కామన్ యోగా ప్రోటోకాల్ (సీవైపీ) సెషన్‌లో పాల్గొంటారు. భద్రత కోసం హైటెక్ పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విశాఖలోని బీచ్ రోడ్డును ఆకుపచ్చ మ్యాట్‌తో అలంకరించారు, నగరం అంతా అందమైన లైటింగ్, ల్యాండ్‌స్కేపింగ్‌తో సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో 400 మంది విదేశీ విద్యార్థులు కూడా పాల్గొనున్నారు, వీరు ప్రధానితో ఫోటోషూట్‌లో భాగం కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా ప్రభుత్వం ప్రచారం చేస్తోంది, 3,000 బస్సులతో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తోంది.

ప్రధాని పర్యటన ఇలా..

ప్రధాని మోదీ శుక్రవారం సాయంత్రం విశాఖకు చేరుకున్నారు. భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చారు. అక్కడి నుంచి ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. రాత్రి అక్కడే బస చేస్తారు. శనివారం ఉదయం 6.25కు రోడ్డు మార్గం ద్వారా ఆర్కే బీచ్‌కు చేరుకుంటారు. 6.30 నుంచి 7.50 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా యోగా విన్యాసాల్లో పాల్గొంటారు. 7.50కు బయల్దేరి రోడ్డు మార్గం ద్వారా ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ఆఫీసర్స్ మెస్‌కు వెళతారు. ఉదయం 8.15 నుంచి 11.15 వరకు ప్రధాని ప్రొగ్రామ్ రిజర్వ్‌లో ఉంది. మళ్లీ 11.25కు ఐఎన్ఎస్ సర్కార్ పెరేడ్ గ్రౌండ్ నుంచి హెలికాప్టర్‌లో విశాఖ విమానాశ్రయానికి చేరుకుని 11.50 గంటలకు ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీ బయలుదేరతారు.

## 'బుచ్చయ్య.. వయసుకు తగ్గ మాటలు మాట్లాడయ్యా'

-**మొదటిపేజీ తరువాయి**

తాపత్రయం పడుతున్నారు. జగన్ పేరు వింటేనే టీడీపీ నేతలు భయపడుతున్నారు. ఏపీ రాష్ట్ర రాజకీయాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. ప్లకార్డులో పుష్ప సినిమా డైలాగులు రాసినా కేసు పెట్టారు. టీడీపీ కుట్రలకు వారి పార్టీ కార్యకర్త రవితేజ బలయ్యాడు.రవితేజ టీడీపీలో క్రియాశీలకంగా ఉన్న సభ్యుడు. వాళ్ళ కుటుంబం మొత్తం టీడీపీలోనే ఉన్నారు.రవితేజకు ఆ ప్లకార్డు ఇచ్చి పంపింది టీడీపీనే. దానికి టీడీపీ మంత్రి రామానాయుడు పెద్ద ఎత్తున ప్రచారం చేశాడు.ఈ కుట్ర మొత్తం టీడీపీ ఆఫీస్‌లోనే జరిగింది. సినిమాలో డైలాగ్‌లను పట్టించుకోవద్దని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా చెప్పారు. జగన్ పేరు వింటేనే టీడీపీకి భయం వేస్తోంది. జెడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న జగన్‌కు రక్షణ లేదు. ప్రతిపక్షాన్ని.. జగన్‌ను భూస్థాపితం చేస్తామని చంద్రబాబు మాట్లాడారు. మీ భాషను మీ వీడియోలు చూస్తే అర్థం అవుతుంది. నారా లోకేష్ కడ్రాయర్లతో పరిగెత్తిస్తామన్నారు. డిప్యూటీ సీఎం ఊగిపోతూ అనేక మాటలు మాట్లాడారు. మీరు పరమార్శలకు వెళ్తే మేం వద్దన్నమా..?

**బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యలపై సాకే శైలజానాథ్ దిమ్మతిరిగే కౌంటర్**

జగన్ పట్ల కుట్రలు జరుగుతున్నాయేమో అన్న అనుమానాలున్నాయి. అందులో భాగంగానే జగన్ భద్రతను కూడా తగ్గించారు. జగన్ లేకుంటే మిమ్మల్ని ప్రశ్నించే వాళ్లు కూడా ఉండరని భావిస్తున్నారా..?.కుప్పంలో అప్పు కట్టలేదని ఒక మహిళను చెట్టుకు కట్టేస్తే.. ఐదు లక్షలు ఇచ్చి పాపం కడిగేసుకుంటారా?. ప్రకాశం జిల్లాలో మీ నేత వీరయ్య చౌదరిని హత్య చేసింది మీ వాళ్లు కాదా?.రాజకీయాల్లో హింసాత్మక ప్రవృత్తిని పెంచి పోషిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలపై వందల సంఖ్యలో కేసులు నమోదు చేశారు. ఓడినా.. మీరు ఎంత హేళన చేస్తున్నా మిమ్మల్ని ప్రశ్నిస్తుంది ఒక్క జగన్ మాత్రమే. భూస్థాపితం చేస్తా అని చంద్రబాబు మాట్లాడితే తప్పులేదా..?'అని ప్రశ్నించారు.

## వారిని ఓ కంట కనిపెట్టండి

-**మొదటిపేజీ తరువాయి**

ఉపముఖ్యమంత్రి పవన్ పోలీసులకు ఆదేశమిచ్చారు. అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడేవారిని ప్రజలు ఓ కంట కనిపెట్టాలని సూచించారు. జగన్ ఓదార్పు పర్యటనలో వైసీపీ నేతలు సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. 2029లో తాము అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరికేస్తామంటూ పుష్ప డైలాగులతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి ఇద్దరు వ్యక్తుల మృతికి కారణమయ్యారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ ఘాటుగా స్పందించారు. సినిమాలో చెప్పే డైలాగులు సినిమా హాలు వరకూ బాగుంటాయి..వాటిని ఆచరణలో పెడతాము. ఆ డైలాగులకు అనుగుణంగా మేం ప్రవర్తిస్తాం అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇది ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదని అన్నారు. ప్రజల్లో భయాందోళనలు రేకెత్తించే అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు ప్రభుత్వం ఇప్పటికే దిశానిర్దేశం చేసింది. ఎవరైనా చట్ట ప్రకారం నియమనిబంధనలను పాటించేలా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్పందించారు. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిని ఉపేక్షించదని.. కచ్చితంగా అలాంటివారిపై రౌడీ షీట్లు తెరిచి అసాంఘిక శక్తులను అదుపు చేస్తామని అన్నారు. అశాంతిని, అభద్రతను కలిగించేవారికి మద్దతుగా అప్రజాస్వామిక ధోరణిలో మాట్లాడుతున్నవారి పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారిని ఓ కంట కనిపెట్టాలని పోలీసులను ఆదేశించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తామని బహిరంగంగా ప్రదర్శనలు చేసేవారిని కట్టడి చేయకపోగా.. వారిని సమర్థించేలా మాట్లాడేవారి నేరమయ ఆలోచనలను చేసేవారిని ప్రజలంతా గమనించాలి కోరారు. అసాంఘిక శక్తులకు మద్దతుగా మాట్లాడటం కూడా నేరమే అని మరచిపోకూడదని పేర్కొన్నారు.

## సందడిగా మారిన విశాఖ

-**మొదటిపేజీ తరువాయి**

సెలవులు ప్రకటించడం ద్వారా ట్రాఫిక్, జనసంద్రం వంటి సమస్యలను నివారించేందుకు చర్యలు తీసుకున్నారు. పర్యటనలో ఎలాంటి అవాంతరాలు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ముందస్తు చర్యల్లో భాగంగా, ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించారు. అంటే ఈ రెండు రోజులు సముద్రంలో పడవలు కనిపించవు. ఎందుకంటే భద్రతే ముఖ్యం. ఇది మత్స్యకారులకు తాత్కాలిక అసౌకర్యంగా కనిపించినా, దేశ భద్రత పరంగా చూస్తే, అవసరమైన జాగ్రత్తే. ఈ కార్యక్రమాల్లో భాగంగా మరో ప్రాధాన్యత ఇచ్చిన అంశం.. ప్రత్యామ్నాయ వేదికగా ఆంధ్రా యూనివర్శిటీ క్యాంపస్‌లో కూడా ఏర్పాట్లు. అంటే మోదీ పర్యటన, వాతావరణ పరిస్థితులను బట్టి వేడుకల వేదికను మార్చే అవకాశం కూడా ఉంటుంది. అధికారులు ఎలాంటి అవాంతరం లేకుండా వేడుకలు సజావుగా జరిగేలా అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఈ వేడుకలు కేవలం యోగా ప్రదర్శనలు మాత్రమే కాదు. ఇది మన సంప్రదాయం, ఆరోగ్య జీవనశైలి, దేశ గౌరవం అన్నీ కలిసొచ్చే సందర్భం. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ద్వారా ప్రభుత్వం వారి సామాజిక ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది. యోగా వంటి సంప్రదాయాన్ని అందరికీ చేరువ చేయడంలో ఇది ఒక చారిత్రక ముందడుగు అని చెప్పొచ్చు. విశాఖ నగరం ప్రస్తుతం పూర్తిగా యోగా మూడ్‌లోకి వెళ్లిపోయింది. రోడ్డులన్నీ శుభ్రంగా మెరిసిపోతున్నాయి. ఫ్లెక్సీలు, డెకరేషన్లు, బీచ్ రోడ్ వెంట ప్రత్యేక ఏర్పాట్లు నగరాన్ని మరోసారి వేడుకల నగరంగా మార్చాయి. అంతే కాదు, కేంద్రం నుండి పలువురు ఉన్నతాధికారులు, యోగా గురువులు, ఆయుర్వేద, నాటురోపతి రంగాల నిపుణులు కూడా విశాఖకు రానున్నారు.

# 'యోగాంధ్ర'ను విజయవంతం చేద్దాం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం జూన్ 20:** భీమిలి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత దిశానిర్దేశం చేశారు. శుక్రవారం టీడీపీ భీమిలి కార్యాలయంలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, జీవీ ఆంజనేయులు, అబ్జర్వర్లు, కూటమి నాయకులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. శనివారం నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి భీమిలి నియోజకవర్గ నుంచి నిర్దేశించిన లక్ష్యం మేర 50 వేల మందిని పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఆరోగ్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు నాయుడు యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి అయిదు లక్షల మంది హాజరవుతున్నారని, వారందరికీ మ్యాట్, తాగునీరు, అల్పాహారం అందిస్తున్నామన్నారు. భీమిలికి కేటాయించిన కంపార్ట్ మెంట్లకు యోగా చేసే వారిని ఉదయం అయిదు గంటలకే చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, అధికారులు, కూటమి నాయకులు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఏర్పాట్లలో లోటు రానివ్వొద్దన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, తమకు అప్పగించిన లక్ష్యం మేర యోగాసనాలకు జన సమీకరణ చేస్తున్నామన్నారు. కూటమి నాయకులంతా సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ యశస్విని, మాజీ ఎమ్మెల్యే మల్లికార్జున, టీడీపీ గుంటూరు అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, లేబర్ కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్, టీడీపీ నాయకులు ఆలం నర్సానాయుడు, రాయల మురళీ, మర్రెడ్డి శ్రీనివాసరారెడ్డి, రామలింగారెడ్డి, దేవళ్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ మరణం పార్టీకి తీరనిలోటు

- మంచి నాయకుడిని వైసీపీ కోల్పోయింది
- కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంత వెంకటరామిరెడ్డి
- అండగా ఉంటామని భరోసా






**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 20 :** రాజీవ్ కాలనీ మాజీ సర్పంచ్ హుస్సేన్ మరణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వ్యక్తిగత పని నిమిత్తం విజయవాడకు వెళ్లిన హుస్సేన్ గురువారం తెల్లవారుజామున తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం రాజీవ్‌కాలనీలో పార్థివదేహానికి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. హుస్సేన్ సతీమణి, రాజీవ్‌కాలనీ సర్పంచ్ ఆశాబీతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపారు. మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు అండగా నిలుస్తూ హుస్సేన్ సాగించిన రాజకీయ ప్రస్థానాన్ని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేసుకున్నారు. వామపక్ష భావజాలంతో ప్రజలకు మంచి చేయాలని ఎల్లవేళలా పరితపించే నాయకుడు హుస్సేన్ అని తెలిపారు. రెండు సార్లు సర్పంచ్‌గా పని చేసి అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో రాజీవ్ కాలనీ అభివృద్ధి కోసం హుస్సేన్ ఎంతగానో కృషి చేశారని చెప్పారు. ఆయన మరణం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, హుస్సేన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## 'యోగ'తో సౌభాగ్యం!

# ప్రజావగాహనకే అంతర్జాతీయ యోగా దినోత్సవం..

'వ్యాయామవిద్య'కూ ఇదే ఊపు రావాలి!

(నిమ్మరాజు చలపతిరావు)





**అంకుశం న్యూస్ గుంటూరు జూన్ 20:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో ప్రజలు సామూహికంగా యోగాసనాలు వేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. యోగా పట్ల అత్యంత ఆసక్తి కలిగిన ప్రధాని నరేంద్ర మోడీకి నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చంద్రబాబు తిరిగి చేరువకావటం కూడా దీనికి కారణం కావచ్చు. 'సంపూర్ణ ఆరోగ్యానికి ఖర్చులేని మందు.. మానసిక వికాస సిద్ధి.. శరీరం - మనసు మధ్య సమతుల్య సాధనకు సహాయపడేది యోగా ఒక్కటే' అనే నినాదం మార్మోగుతోంది. 21న కనీసం 2 కోట్ల మంది యోగాసనాల్లో పాల్గొనేలా చూడాలని భావిస్తే, ఇప్పటికే ఆ అంచనాలు దాటాయి. తొలుత 3000 మందికి మాస్టర్ ట్రైనర్ శిక్షణ ఇచ్చి, వారిద్వారా ఒక లక్షా 25 వేల మంది శిక్షకులను తయారుచేశారు. ఇక విశాఖపట్నంలో యోగా ప్రధాన వేదికపై ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనున్నారు. యోగాసనాల ప్రదర్శనను తిలకించేవారిని సైతం భారీ సంఖ్యలో సమీకరిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఈ కార్యక్రమ కన్వీనర్‌గా నిరంతర పర్యవేక్షణలో వున్నారు. రాష్ట్ర మంత్రులు వై.సత్యకుమార్, కందుల దుర్గేష్, కొల్లు రవీంద్ర, ఆప్రాంత మంత్రులు కూడా విశాఖలో బసచేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. నేడు యోగా పట్ల ప్రజల్లో ఆసక్తి పెంచడానికి ఎన్నెన్నో కష్టాలు పడాల్సి వస్తోందంటే.. పాఠశాల, ఆపై కళాశాలల్లో వ్యాయామ విద్య అమలుపై పాలకులు వహించిన నేరపూరిత నిర్లక్ష్యమే అందుకు కారణం. విద్యాలయాల్లో గతంలో ప్రతిరోజూ ఒక పీరియడ్ 'డ్రిల్ క్లాసు' కోసం కేటాయించేవారు. తొలుత పరుగుతో పాటు ఆపై అనేక క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి పిఈటి, ఎంపిఇడి, బిపిఇడి టీచర్లు, అధ్యాపకులు వుండేవారు. ఆపై వేలాది మంది శిక్షకులు విద్యార్థులకు క్రీడాంశాల్లో శిక్షణ ఇచ్చేవారు. విద్యాలయాల్లో రానురాను వీరి నియామకాలు నిలిచిపోవడంతో, ఏకంగా పలు క్రీడాంశాలే మటుమాయమయ్యాయి. గతంలో ప్రతి ఏటా జోన్, సెంట్రల్ జోన్, జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడాపోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనేవారు. ఇవి వారిలో పోటీతత్వాన్ని పెంపొందించేవి. ప్రస్తుతం జిల్లా స్థాయిలో మొక్కుబడిగా క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారు. వీటిలోనూ అనేక విద్యాలయాలకు కనీసం ప్రాతినిధ్యం కూడా లభించడం లేదు. నేడు అనేక పాఠశాలలు, కళాశాలల్లో క్రీడాపరికరాలు సైతం మచ్చుకైనా కనిపించడం లేదు. ఇక విద్యాలయాల్లో వ్యాయామ విద్యకు చోటెక్కడున్నట్టు? అలాగే, ప్రభుత్వ గుర్తింపు పొందిన వేలాది పాఠశాలలు జానెడు ఖాళీ స్థలానికి కూడా నోచుకోని అపార్ట్మెంట్లలో నడుస్తున్నాయి. కచ్చితంగా ఆటస్థలం వుండాలనే విద్యాశాఖ నిబంధనలున్నా, ఫలితం మాత్రం శూన్యం! యోగా, వ్యాయామ విద్యల మధ్య పెద్దగా తేడాలేమీ లేవు. రెండిటిలోనూ శారీరక భంగిమలు 70 శాతం సమానం. వ్యాయామంలో తొలుత రన్నింగ్ వుంటే, యోగాలో మెడిటేషన్ వుంటుంది. రన్నింగ్ తర్వాత యోగా చేస్తే సత్ఫలితాలు వుంటాయని నిపుణులు కూడా చెబుతున్నారు. అయితే, ఆధునిక కాలానుగుణంగా వ్యాయామ విద్యలో అవసరమైన మార్పు-చేర్పులు చేసి, ఉన్నత పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి విధిగా నిత్యం 'స్పోర్ట్స్ పీరియడ్'లో పాల్గొనేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే.. యోగా ఈ రాష్ట్రంలో ఉన్నత స్థాయికి చేరుకుంటుందని చెప్పడంలో సందేహించాల్సింది లేదు. వ్యాయామ విద్యపై ఇప్పటికే పాలకులు శ్రద్ధ వహించి వుంటే.. యోగాపై అవగాహన కోసం నేడు ఒక్కసారిగా కోట్లాది రూపాయల ప్రజాధనం వ్యయం చేయటం, ఆపై హైరానా పడాల్సిన అగత్యం దాపురించేది కాదని పలువురు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## సమన్వయంతో కృషి చేద్దాం..

## గిన్నిస్ రికార్డును సాధిద్దాం-మంత్రి సుభాష్

గాజువాక యోగాంధ్ర సమన్వయ కమిటీ మీటింగ్ లో మంత్రి వాసంశెట్టి సుభాష్





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 20:** ప్రతీఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కోరారు. యోగాంధ్ర కార్యక్రమంలో కంపార్ట్‌మెంట్ ఇన్‌ఛార్జిలు, కార్పొరేటరలు, పొలిటికల్ ఇంచార్జ్, పూలింగ్ అబ్జర్వర్లు, ఎమ్మెల్యే లు అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై స్థానిక గాజువాక జి వి ఎం సి జోనల్ 6 లో శుక్రవారం ఉదయం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ... సమన్వయంతో పనిచేయడం ద్వారా గిన్నిస్ రికార్డును సాధిద్దామని పిలుపునిచ్చారు. ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ విధులను నిర్వర్తించాలని కోరారు. యోగాంధ్ర కార్యక్రమంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమ నిర్వహణను ఎంతో ప్రతిష్టగా తీసుకుందని, హాజరయ్యే ఏ ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది రాకుండా ఏర్పట్లు చేశామని తెలిపారు.అలాగే అల్పాహారం, త్రాగు నీరుఏర్పాటు లు కూడా చేశామని చెప్పారు.ఈ కార్యక్రమం లో పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ , తణుకు ఎమ్మెల్యే అరుమల్లి రాధా కృష్ణ ,బీసీ కార్పొరేషన్ చైర్మన్ సత్తి బాబు,రాజమండ్రి రూడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లా సింహాచలం మృతి చాలా బాధాకరం

పల్లా శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 20:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చాలా బాధాకరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం పల్లా శ్రీనివాసరావును పరామర్శించారు. విశాఖపట్టణం లోని సీతంపేటలోగల పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి అక్కడ ఇటీవల స్వర్గస్థులైన మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పల్లా శ్రీనివాసరావుకు, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పల్లా సింహాచలం ఈ ప్రాంతానికి చేసిన సేవలను మరువలేనివని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంతిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిడిపి నాయకుడు రాంప్రసాద్ ఇతర అనంతపురం జిల్లా టిడిపి నాయకులు పరామర్శించారు.

# తల్లికి వందనం పథకం లో ఇబ్బందులు రాకూడదు

ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలు ఇబ్బందులు లేకుండా చేపట్టాలి
- : బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద రద్దీ కాకుండా చర్యలు తీసుకోవాలి
- : ఎప్పటికప్పుడు ఎల్డీఎం మానిటర్ చేయాలి
- : టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్అనంతపురం, జూన్ 20 :** తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద ఇబ్బందులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ, ఈకేవైసీ, వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి ఎల్డిఎం నరేష్ రెడ్డి, వివిధ బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు, పోస్టాఫీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎన్పీసీఐ అప్డేట్ చేయాలని, ఈకేవైసీ కావాలని, వివిధ రకాల అప్డేషన్ జరుగుతోందని, ఎవరైనా పిల్లలు, తల్లులు చనిపోతే అప్డేషన్ మిగిలిపోయిన వారు ఆ ప్రక్రియల్ను చేసుకుంటున్నారని, ఈ ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి పిల్లలు, తల్లిదండ్రులు బ్యాంకులకు, పోస్టాఫీస్ లకు వస్తున్నారన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ ల వద్ద ఎలాంటి రద్దీ కాకుండా సమయాలను నిర్వహించాలని, అవసరమైతే అదనపు సమయాన్ని కేటాయించాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ లలో షిఫ్ట్ లను ఏర్పాటు చేసి సెక్యూరిటీని ఉపయోగించి క్యూలను మేనేజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత బ్యాంకులు, పోస్టాఫీస్ అధికారులపై ఉందని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్ లను లీడ్ జిల్లా మేనేజర్ తనిఖీ చేయాలని, ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## పల్లా సింహాచలం మృతి చాలా బాధాకరం

పల్లా శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 20:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చాలా బాధాకరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం పల్లా శ్రీనివాసరావును పరామర్శించారు. విశాఖపట్టణం లోని సీతంపేటలోగల పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి అక్కడ ఇటీవల స్వర్గస్థులైన మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పల్లా శ్రీనివాసరావుకు, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పల్లా సింహాచలం ఈ ప్రాంతానికి చేసిన సేవలను మరువలేనివని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంతిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిడిపి నాయకుడు రాంప్రసాద్ ఇతర అనంతపురం జిల్లా టిడిపి నాయకులు పరామర్శించారు.



# అనంతలో ఐదు వేల మందితో యోగ రేపు





## యోగాంధ్ర కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి

- : అన్ని రంగాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 20 :** ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్ లో ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే యోగాంధ్ర జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఇందులో దాదాపు 5 వేల మంది పాల్గొనేలా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పిటిసి గ్రౌండ్ లోకి ప్రజలు వచ్చి వెళ్లేందుకు వీలుగా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రౌండ్లో గ్రిడ్లను ఏర్పాటు చేసి అక్కడ గ్రిడ్ ఇన్చార్జిలను నియమించాలని, 25 మంది చొప్పున ఒక గ్రిడ్ ఏర్పాటు చేయాలని, దాదాపు 200 వరకు గ్రిడ్ లు ఏర్పాటు చేయాలని, గ్రిడ్ ఇన్చార్జికి ప్రజలకు అందించేందుకు సర్టిఫికెట్స్, టీషర్ట్స్, క్యాప్స్ అందించాలని సూచించారు. డిఆర్వో, డిఆర్డిఏ పిడి, డిఎంహెచ్ఓ వెన్యూ ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేసుకొని వారికి ఏం చేయాలి అనేది తెలియజేయాలన్నారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని లైవ్ లింక్ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి స్నాక్స్, తాగునీరు అందించేందుకు వీలుగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిటిసి గ్రౌండ్ లో ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేపట్టాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు.

- జిల్లాలో 6,002 వెన్యూ ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని, జిల్లాలో 23 లక్షల మంది జనాభా ఉండగా, 10 లక్షల 88 వేల మంది వరకు రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో వారంతా ఉత్సాహంగా పాల్గొనాలని, యోగా చేయడం వల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, వారి ఆరోగ్యం బాగుంటుందన్నారు. శనివారం రోజు రికార్డు స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేశారని, జిల్లా కార్యక్రమాన్ని కూడా 5 వేల మందితో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో రిజిస్ట్రేషన్ లో అనంతపురం జిల్లా ఆరవ స్థానంలో ఉందన్నారు. శనివారం ఉదయం గంటసేపు జరిగే ఈ కార్యక్రమానికి డెంటల్ డాక్టర్లు, మెడికల్ డాక్టర్లు, జర్నలిస్టులు, విద్యార్థులు, ఎన్జీవోలు, పతంజలి సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు వారి సచివాలయ పరిధిలో యోగా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా యోగంగా కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి విస్తృతంగా చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 10 లక్షల మందిని భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పిటిసి గ్రౌండ్ లో నిర్వహించే కార్యక్రమంలో యోగాంధ్ర కార్యక్రమం కోసం అన్ని ఏర్పాట్లు చేయపట్టాలని ఆదేశించారు.

- ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డీఎస్పీ శ్రీనివాసరావు, డిఆర్డీఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, లాల్యానాయక్, ఎన్ఐసి జిల్లా అధికారి భారతి, బిసి వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిప్యూటీ కమిషనర్ పావని, తహసిల్దార్ హరికుమార్, నగర పాలక సంస్థ షాకీర్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ శ్రీనివాసులు నాయుడు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి న్ని రాష్ట్రంలో ఒక మోడల్ గా అభివృద్ధి చేస్తాం

బుక్కపట్నం , ఎనుముల పల్లి చెరువు కట్టపై జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి జూన్ 20:** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులతోపాటు 2 రిజర్వాయర్లను నింపడమే నా కర్తవ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని అన్ని చెరువులను వచ్చే మూడేళ్లలో కృష్ణా జలాలతో నింపుతామన్నారు. అంతకు ముందుగానే చెరువుల కరకట్లను పటిష్టం చేసే విధంగా సాగునీటి కాలువలను మరమ్మత్తులు చేపట్టే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. బుక్కపట్నం చెరువు కట్టపై రూ.13.43 లక్షలతో ,పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుముల పల్లి వద్ద రూ.2.09 లక్షలతో మంజూరైన జంగిల్ క్లియరెన్స్, కాలువ మరమ్మత్తు పనులను శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ చెరువు కరకట్ట మరమ్మత్తుల కోసం కోటి రూపాయలతో ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని ప్రస్తుతం 13.43 లక్షలు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి రంగాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోలవరం నిర్మాణాన్ని వేగవంతం చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని చెరువులను ఈ మూడేళ్లలో నింపే కార్యక్రమానికి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులను నింపి ఈ పుట్టపర్తి నియోజకవర్గాన్ని మరో కోస్తా ఆంధ్రగా మారుస్తామన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ అత్యంత కరువు ప్రాంతమైన సత్యసాయి జిల్లాను సస్య శ్యామలం చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్రంలోనే పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రస్థానం లో నిలుపుతారనే నమ్మకం ఈ ప్రాంత ప్రజల్లో బలంగా ఉందని పేర్కొన్నారు. దేశంలో జై సల్మేర్ తరువాత అత్యంత కరువు ప్రాంతం ఈ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కొత్తగా ఏర్పడిన సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 17 సార్లు కరువు వచ్చిందని గుర్తు చేశారు. వెయ్యి అడుగులు తవ్విన నీరు లభించని పరిస్థితిని ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014 లో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చిన అపర భగీరథుడని కొనియాడారు. 2014 నుంచి 2019 వరకు ఫేస్ 1 ఫేస్ 2 కింద కాల్వపనులు పూర్తిచేసి చెరువులకు నీళ్లు పారించిన నాయకుడు చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన అప్పటి వైసిపి ప్రభుత్వం కనీసం ఒక చుక్క నీరు చెరువులకు తీసుకురాలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేసిందని పేర్కొన్నారు. మరి ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం, సత్యసాయి జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు రూ. 400 కోట్లతో హంద్రీ నీవా కాలువ వెడల్పు పనుల కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు జన సేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ ,టీడీపీ నాయకులు సామకోటి ఆదినారాయణ , తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచానికి యోగా ను పరిచయం చేసిందే భారత్

# యోగాంధ్ర పరిశీలకులు నల్లమిల్లి ,డీసీసీబీ చైర్మన్ కిమిడి

ప్రపంచం గర్వించేలా యోగా దినోత్సవం జరుపుకుందాం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 20:** యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు.. మన నిత్య జీవనంలో ఒక భాగం చేసే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తోందని అనపర్తి శాసనసభ్యులు, యోగాంధ్ర కార్యక్రమ గజపతినగరం నియోజకవర్గ పరిశీలకులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. ఈ నెల 21న విశాఖపట్నంలో తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమంపై గంట్యాడ ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ...ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసింది భారతదేశం అని అన్నారు. 73 ముస్లిం దేశాలలో కూడా యోగాను ఆచరిస్తున్నారంటే యోగ యొక్క విశిష్టత అర్థం చేసుకోవాలన్నారు. మనిషి జీవన శైలి, విధానం మారాలంటే ప్రధాన సాధనం యోగా అన్నారు. కులమతాలకు అతీతంగా యోగ ను అనుసరిస్తే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.గిన్నిస్ బుక్ లో స్థానం పొందేలా,దాదాపు 5 లక్షల మందితో విశాఖలో సుమారు 26 కిలోమీటర్ల పొడవునా యోగాసనాలు వేయనున్నట్లు తెలిపారు. దీంతో ప్రపంచ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అందరూ భాగస్వాము లయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి తరలివస్తున్న ప్రజలను, విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు.వారిని బస్సుల్లో ఎక్కించింది మొదలు.. తిరిగి క్షేమంగా ఇంటికి పంపే వరకూ అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. మార్గమధ్యంలో ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా తగు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మండలం నుంచి పెద్ద ఎత్తున భాగస్వామ్యం ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, రాష్ట్ర కోప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లు విజయ్ కుమార్, ఎంపీడీవో రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### వైయస్ జగన్ మీబాబాయ్ ని

# రప్పా రప్పా కోసింది చాల్లేదా

జగన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు నియోజకవర్గ టీడీపీ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశం

పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు ఉంటాయన్న పరిశీలకులు

మా కోసం పని చేసిన వారిని ప్రాణం ఉంతవరకు మరచిపోమన్న సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 20:** సొంత బాబాయ్ ని బాత్ రూంలో రప్పా రప్పా కోసింది చాలక ఇప్పుడు కార్యకర్తలను కూడా రెచ్చగొడుతున్నాడంటూ వైసీపీ అధినేత జగన్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత విరుచుకుపడ్డారు. రామగిరి మండలం నసనకోట తిరుమల దేవర దేవస్థానంలో రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల నియామక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిశీలకులు ఆదోని కృష్ణమ్మ, మస్తాన్ యాదవ్, మంగలి ఆదినారాయణలు పాల్గొన్నారు. ఈసమావేశానికి ఆరు మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అన్ని మండల, గ్రామ స్థాయి నాయకులతో చర్చించి.. కేఎస్ఎస్, బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలు నియామకం చేపట్టారు. అన్ని పదవులకు ఏకగ్రీవంగా ఎంపిక జరిగింది. ఇంకనూ నియోజకవర్గంలోని మొత్తం గ్రామ కమిటీలలో కొన్ని, మండల కమిటీలు, నియోజకవర్గ కమిటీలు ఎంపిక చేయాల్సి ఉంది. ఆత్మకూరు మండల అధ్యక్షునిగా బోయ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా నరసింహ చౌదరి, అనంతపురం రూరల్ మండల అధ్యక్షునిగా జింకా సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శెక్షావలి నాయుడు, రాప్తాడు మండల అధ్యక్షునిగా కురుబ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శిగా దగ్గుబాటి శ్రీనివాసులు, కనగానపల్లి మండల అధ్యక్షునిగా యాతం పోతలయ్య, ప్రధాన కార్యదర్శిగా పతకమూరి ఆంజనేయులు, రామగిరి మండల అధ్యక్షునిగా కురుబ సుధాకర్, చెన్నేకొత్తపల్లి మండల అధ్యక్షులుగా ముత్యాల రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముత్యాలప్పను ఎంపిక చేశారు... ఈ సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. రాప్తాడు నియోజకవర్గం మిగిలిన నియోజకవర్గాలకు భిన్నం అని.. ఇక్కడ సైకో ప్రకాష్ రెడ్డి సోదరులు ప్రజల్ని, పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు. చివరకు మహిళలని కూడా చూడకుండా కేసులు పెట్టించారన్నారు. ఎవరైనా మాట్లాడితే కేసులు లేదంటే దాడులు చేసే వారన్నారు. చాలా మంది సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని కూడా పార్టీ కోసం నిలబడ్డారన్నారు. అలాంటి వారిని ప్రాణం ఉన్నంత వరకు మర్చిపోమన్నారు. వీరందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. చాలా గ్రామాల్లో పార్టీ కోసం పని చేసే వారికి ఆర్థికంగా లబ్ధి చేకూరే విధంగా కొన్ని పనులు చేశామన్నారు. ఇంకా చాలా మందికి చేయాల్సి ఉందని.. ఎవర్నీ మర్చిపోలేదన్నారు. అయితే ఇటీవల కాలంలో వైసీపీ నాయకులు నియోజకర్గంలో చేస్తున్న అలజడులు, దుష్ప్రచారాలను ఖండించడంలో పూర్తిగా విఫలమవుతున్నారన్నారు. మనలో మనం మాట్లాడుకోవడం కాదని.. వైసీపీని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కొంత మంది పార్టీలో ఉంటూ ఇక్కడి సమాచారాన్ని బయటకుపంపుతున్నారని.. ఇలాంటి వారిని ఉపేక్షించమన్నారు. అలాగే టీడీపీలో ఉంటూ వైసీపీతో దోస్తీ చేస్తున్నారని.. వారి మధ్య బంధుత్వం ఉంటే అది వేరు కానీ.. పార్టీ పరంగా కుమ్మక్కై రాజకీయాలు చేస్తే చర్యలు తప్పవన్నారు. తాము తప్పు చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దండిస్తారని.. అలాగే మీరు తప్పు చేస్తే దండించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. రెండు రోజుల క్రితం వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యల మీద ఎమ్మెల్యే సునీత తీవ్రంగా స్పందించారు. వైసీపీ అధికారంలోకి వస్తే గంగమ్మతల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టుగా రప్పా రప్పా నరుకుతామంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన మాటలు ఇవేనా అంటూ నిలదీశారు. మీ బాబాయ్ ని ఇలా నరికింది చాలక ఇప్పుడు కార్యకర్తలను రెచ్చగొడుతున్నారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఈ వాఖ్యలతో రెచ్చిపోయి ఏమైనా చేస్తే టీడీపీ నాయకులు కూడా ప్రతి దాడులు చేస్తారని.. అప్పుడు అందరి మీద కేసులు పడతాయన్నారు. అమాయకమైన కార్యకర్తల్ని జైళ్లు, కోర్టుల చుట్టూ తిరిగేలా చేస్తారా అంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీరియస్ గా తీసుకోవాలని.. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించకపోతే సమాజంలో చాలా అనర్థాలు ఉంటాయన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చిన్న వాట్సప్ మెసేజ్ లు చేస్తే.. పోలీసులు తీసుకెళ్లి బట్టలూడదీసి కొట్టారని.. బూతులు తిట్టిన విషయాన్ని ఏ కార్యకర్త మర్చిపోలేదన్నారు. కాబట్టి ఇలాంటి వారికి అవకాశం ఇవ్వొద్దని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే సునీత కోరారు. మరోవైపు పరిశీలకులు ఆదోని కృష్ణమ్మ, మస్తాన్ యాదవ్, మంగలి ఆదినారాయణలు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ చాలా బలంగా ఉందని.. ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలో ఇంకా పార్టీని బలోపేతం చేయాలన్నారు.ఇక్కడ కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు...

## ఎచ్చెర్ల లో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అంచనాల చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 20:** యోగాంధ్ర కార్యక్రమం నిమిత్తం ఎచ్చుర్ల వెళ్లిన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు శ్రీకాకుళంలో మండపేట మండలం అర్తమూరు గ్రామానికి చెందిన చిర్ల సాయిబాబా రెడ్డి వారి బృందంతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, మేకల కోదండం, చల్లా భాస్కరరావు, సబ్బెళ్ళ ఆదిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఎచ్చెర్ల నియోజకవర్గం లో జరిగిన యోగాంధ్ర 2025 సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.